పర్యాటక అభివృద్ధితో స్థానిక గిరిజనులకు ఉపాధి

మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు : జిల్లాలోని జలపాతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం,తద్వారా పర్యాటకులను ఆకర్షించి స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి సంధ్యారాణి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలో పట్టుచెన్నూరు పంచాయతీ శిఖపరువు వాటర్ ఫాల్స్ వద్ద ఆధునీకరణ పనులను ఆమె ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పచ్చటి కొండల నడుమ పరవళ్ళు తొక్కుతున్న జలపాతం చూపరులను ఆకట్టు కుంటుందన్నారు. ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతం అపూర్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే సామర్థ్యం కలిగిఉందన్నారు. పర్యాటక అందాలను అభివృద్ధి చేస్తే గిరిజన యువతకు ఉపాధి లభిస్తుందన్నారు.పర్యాటక ప్రాంతాల అభి వృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైన వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రాథమికంగా అవసరమైన సౌక ర్యాలను మెరుగుపరచేలా చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డికి సూచించారు. జలపాతం చేరుకునేందుకు సురక్షిత రహదారి, పార్కింగ్, విశ్రాంతి కేంద్రాలు, భద్రతా చర్యలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. మన్యం జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డిని కొనియాడారు. నియోజక వర్గం ఉన్న జలపాతాలకు రహదారి మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జలపాతాలను చూడటానికి ప్రవేశ రుసుం నిర్ణయించి వచ్చిన మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయో గించు కోవాలన్నారు. పర్యాటకులు రాత్రి బస చేసేందుకు వీలుగా గ్రామంలో ఉన్న గృహాలను అద్దెకు ఇచ్చి స్థానిక గిరిజనులు ఉపాధి పొంద వచ్చున్నారు. పర్యాటక అభివృద్ధి కోసం గదుల నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు వచ్చిన గిరిజనులకు రూ.5 లక్షల వరకు మంజూరు చేస్తామన్నారు. ఇప్పటికే ఇళ్ళను నిర్మించిన వారికి అదనపు సౌకర్యాలు కోసం రెండు నుండి మూడు లక్షల రూపాయలు వరకు నిధులు చెల్లించడం జరుగుతుందన్నారు. జలపాతాల వద్ద సహజ సిద్ధమైన రీతిలో సిమెంట్, ఐరన్ లాంటివి వినియోగించకుండా వెదురు కర్రలతోనే వంతెన నిర్మాణం, కుర్చీలు, ఊయల, మెట్లు, జలపాతాల వద్ద జారిపోయే ప్రమాదం ఉన్నందున వెదురు కర్రలతో రెండువైపులా రక్షణ గోడను ఏర్పాటు చేశారన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ప్రకృతి నాశనం అవ్వకుండా స్థానిక గిరిజన యువత బాధ్యతగా వ్యవహరించి జలపాతాలను సంరక్షించి పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నారు. కావాల్సిన మౌళికవసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే గిరిజనులకు ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తరుచూ చెబుతూ ఉండేవారన్నారు. ఆదిశగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని మన్యం జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు డ్వామా పిడి రామచంద్రరావు, డిఆర్డిఎ పీడీ సుధారాణి, ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి, ఎఎంసి ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేష్, తెదేపా నాయకులు మత్స శ్యాం,ఆముజూరి శ్రీనివాసరావు, ఎక్కుడు గణపతి, దొర లక్ష్మణ, రొంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలకు కృషి చేస్తా

మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర - పాచిపెంట : ఆలయ అభివృద్ధికి భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని శ్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలో గల పనుకోవలసి పంచాయతీలో గల ప్రారంభ కొండపై సోమవారం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణానికి ఆమె హాజరయ్యారు మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వేద మంత్రాలతో అర్చకులు స్వాగతం పలికారు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ప్రారంభ కొండపై వెలసిన పారమ్మ కొండ అమ్మవారి గుడి అభివృద్ధి చేస్తానని అలాగే భక్తుల సౌకర్యార్థం సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఆమె అన్నారు మహాశివరాత్రి నాడు నాడు ప్రత్యేకంగా పారమ్మ గుడి వద్ద వేలాదిగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు ఆంధ్ర రాష్ట్రం నుండే కాకుండా ఒడిస్సా ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారని అందుకోసం భక్తులకు అసౌకర్యాలు లేకుండా కృషి చేస్తానని అన్నారు ఇప్పటికే జాతీయ రహదారి 26 నుండి ప్రారంభ గుడి వరకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలిసారి అమ్మ ఆశీర్వాదం తీసు కొని బీటీ రోడ్డు నిర్మాణం కూటమి ప్రభుత్వంలోనే జరిగిందని అన్నారు అలాగే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏడాది నిర్వహించే శివరాత్రి జాతరకు ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ప్రజా పతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో 'ముస్తాబు' అమలు చేయాలి

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం ఐసిడిఎస్ ప్రోజెక్టు పరిదిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ముస్తాబు" కార్య క్రమం సమర్థవంతంగా అమలు చేయాలని సిడిపిఓ రజనీ దుర్గా అంగన్వాడీ కార్యకర్తలకు ఆదేశించారు. సోమవారం ప్రోజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా సిడిపిఓ రజనీ దుర్గా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు సమయ పాలన పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన యాప్ లలో ఎటువంటి పెండింగ్ లేకుండా పని పూర్తి చెయ్యాలని, మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ కేంద్రంలోను ముస్తాబు కార్యక్రమం చేయాలని, అందులో భాగంగా అద్దం, దువ్వెనలు, పౌడర్ వంటివి ఏర్పాటుచేసి పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల బరువులు ఎత్తులు తీయడం మీద అవగాహన కల్పించి, టాటా ట్రస్ట్, (విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్) ద్వారా 124 డిజిటల్ వెయింగ్ మెషీన్లు అవసరమైన కార్యకర్తలకు అందజేశారు. సూపర్ వైజర్లు, టాటా ట్రస్ట్ కోర్డినేటర్ చక్రదర్, పాల్గొన్నారు.

శివయ్య సన్నిధిలో ఎమ్మెల్యే...కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో స్వయంభుగా వెలిసినటువంటి కాశీ విశ్వేశ్వర ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే విజయ్ చంద్ర తన చేతులతో భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు. మండలంలోని అడ్డాపు శీల గ్రామంలో అతి పురాతన స్వయంభుగా వెలిసినటువంటి కాశీ విశ్వేశ్వరాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే విజయ్ చంద్ర సందర్శించారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శివయ్యకు ప్రత్యేక అభిషేకం, నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారుల మరియు ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఎక్కడా కూడా స్వామివారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, ప్రత్యేక దర్శన ఏర్పాటు చేయడం వంటివి నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కాశీ విశ్వేశ్వరుడు దయతో సిద్ధించాలని అలాగే రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పూజలు చేస్తున్నట్లు చెప్పారు. ఎక్కడా లేనివిధంగా అతిపెద్ద నంది విగ్రహాన్ని చూసి ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కూడా అడ్డాప్షన్ కాశీ విశ్వేశ్వరుని దర్శించుకుని ఈ ప్రాంతా అభివృద్ధితో పాటు ఆలయ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. పర్యాటకపరంగా కూడా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టెంపుల్ టూరిజంలో ఈ ఆలయాన్ని చేర్చడం, అంతే కాకుండా ఈ ఆలయానికి తనకు ఎంతో ధార్మిక సంబంధం ఉందని ఎప్పుడు వచ్చినా స్వామివారికి పూజలు చేసి ఏది కోరుకున్నది నెరవేరుతుందని ఆ నమ్మకం తనకు పూర్తిగా ఉందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ ఈవో వివి సూర్యనారాయణ సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలుకుతూ ప్రత్యేక ఆహ్వానించారు.

మండల వనరుల కేంద్రం భవన నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని మండల వనరుల కేంద్రం (ఎమ్ఆర్సి) నూతన భవన నిర్మాణ పనులు చేపట్టెందుకు మండల పరిషత్ అధ్యక్షులుబొంగు సురేష్తో కలసి సర్వశిక్షా అభియాన్ డిప్యూటీ ఇంజనీర్ కె.రంగనాధ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇంజనీర్ రంగనాథ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గల మండల వనరుల కేంద్రం శిదిలావస్థకు చేరడంతో ప్రభుత్వం నూతన భవనాన్ని మంజూరు చేసిందని అన్నారు. ఇందుకు గాను 55 లక్షల రూపాయలు వ్యయంతో త్వరలో నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి 1 గౌరునాయుడు విద్యాశాఖ ధికారి 2 ముదిలి శ్రీనివాసరావు ఎమ్ఆర్ సి సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

వరహాలగెడ్డ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ను కోరిన సీపీఎం, కాంగ్రెస్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక వరహాల గెడ్డ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 410 లో గెడ్డ పోరంబోకును కొంత మంది ఆక్రమించి తప్పుడు రిజిస్ట్రేషన్ల తో అమ్మకాలు చేపడుతున్నారని,గెడ్డ పోరంబోకు ప్రాంతాన్ని పూర్తిగా సర్వే జరిపి ఈ స్థలములో నిర్మించిన కట్టడాలు తొలగించి పట్టణ ప్రజలకు రన్నింగ్ ట్రాక్ నిర్మాణం చేయాలన్నారు. ఇప్పట్లో రెవెన్యూ అధికారులు గెడ్డ ను రక్షించకపోతే భవిష్యత్తులో వరహాలు గెడ్డ కను మరుగవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి.గంగు నాయుడు, పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, బి.సూరిబాబు పాకల సన్యాసి రావు బివి రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగల దాలినాయుడు కోలా కిరణ్ కుమార్ తీల్లగౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై, టీడీపీపై లేనిపోని మాటలు ఆడితే సహించేది లేదు

మండల టీడీపీ ప్రధానకార్యదర్శి రౌతు వేణుగోపాల నాయుడు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని నిడగల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దంపతులు టీడీపీ పార్టీను విడిచిపెట్టి వెళ్లినంతమాత్రాన పార్టీకి ఒరిగిందేమీ లేదని, ఎమ్మెల్యే విజయ్ చంద్రపై, టీడీపీ పార్టీపై లేనిపోని మాటలుఆడితే మాత్రం సహించేది లేదని తెలుగుదేశంపార్టీ మండల ప్రధానకార్యదర్శి రౌతు వేణుగోపాలనాయుడు అన్నారు. సోమవారంనాడు నిడగల్లు గ్రామంలోని టీడీపీనేత గాజాపు శ్రీనివాసరావు ఇంటివద్ద గ్రామంలోని ప్రజా ప్రతినిధులతో,టిడిపి క్రియాశీలక నేతలతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర వచ్చాక నిడగల్లు అభివృద్ధి కోసం పెద్దఎత్తున నిధులు మంజూరు చేయడమేగాక, నిడగల్లుబి జగన్నాథపురం గ్రామాలమధ్య ఎన్నో ఏళ్లుగా నిర్మాణంచేయని రోడ్డును వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గడచిన 16 నెలలుగా గ్రామంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే విజయ్ చంద్రపై ఆరోపణలుచేస్తే సహించేది లేదని తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర, టీడీపీ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.గ్రామంలోని ఎక్కువమంది నాయకులు, ప్రజలు తమవెంట ఉన్నారని టీడీపీనాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కీలకనేత గాజాపు శ్రీనివాసరావు, సర్పంచ్ ఆరుద్రమ్మ, వైస్ ఎంపీపీ టి. సూర్యనారాయణ, ఉప సర్పంచ్ బర్ల సింహాచలం నాయుడు, స్కూల్ కమిటీ ఛైర్మన్ కర్రి రామకృష్ణ, టీడీపీ నేతలు పరువాడ తిరుపతిరావు, గంట శ్రీను, మరడాన శివున్నాయుడు, శనపతి రాజు పాత్రుడు, బర్ల తిరుపతినాయుడు, గాజాపు వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రపాలెం పాఠశాలలో ఫుడ్ పాయిజన్పై హెచ్ఎం తీరు హాస్యాస్పదం

భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ

విశాలాంధ్ర - కొయ్యూరు : రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటన పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ తీరు హాస్యాస్పదంగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ అన్నారు. సోమవారం రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలను సిపిఐ పార్టీ బృందం సందర్శించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులపై నమ్మకంతో సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులను చేర్పిస్తుంటారని కానీ సిబ్బంది నిర్లక్ష్యంతో ఇలాంటి ఫుడ్ పాయిజన్లు జరగడం చూస్తే పాఠశాలల్లో విద్యార్థులను జాయిన్ చేసేందుకు తల్లిదండ్రులు వెనుకంజ వేస్తారని అన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటనపై స్థానిక ప్రధానోపాధ్యాయులు గోపాలతో మాట్లాడగా తల్లిదండ్రులు తమ ఇండ్ల నుండి తీసుకొచ్చే తిని బండారాల కారణంగానే ఫుడ్ పాయిజన్ జరిగి ఉండవచ్చని అన్నారని సత్యనారాయణ తెలిపారు. వాస్తవానికి తల్లిదండ్రులు సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారని అక్కడ తయారుచేసిన భోజనాలు కూరలు తీసుకురారని తినేందుకు చిరు తినుబండారాలు మాత్రమే తీసుకొస్తారని తెలిపారు. పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరగడానికి ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాఠశాలల తీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంచినట్లయితే ఇలాంటి ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకోవాలని ఆయన అన్నారు.

ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వాచ్మెన్లను నియమించాలి

సీపీఐ మండల కార్యదర్శి సింహాచలం డిమాండ్

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేకంగా వాచ్ మెన్ లను నియమించాలని సిపిఐ మండల కార్యదర్శి కె. సింహం చలం అన్నారు. మండలంలోని సోవ్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కొరకు ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వాచ్ మెన్ లను నియమించాలని డిమాండ్ చేశారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో వాచ్ మెన్ తప్పనిసరిగా అవసరం అన్నారు. రాత్రుల సమయంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రతి ఆశ్రమ పాఠశాలలో వాచ్మెన్లు ఉండడం అవసరమన్నారు. రాత్రుల పూట విద్యార్థులకు మల్ల విసర్జన ఇతర అవసరాలు వచ్చిన విద్యార్థులు బయట రావడానికి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వాచ్మెన్లు లేకపోవడం వల్ల విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక వాచ్మెన్లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

గిరిజన సమైక్య ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలి

గిరిజన సమైక్య మండల కార్యదర్శి పోటుకూరి దార మల్లేష్

విశాలాంధ్ర - కొయ్యూరు : నేడు అల్లూరి జిల్లా మారేడుమిల్లి లో జరిగే గిరిజన సమైక్య ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని మండల గిరిజన సమైక్య కార్యదర్శి పోటుకూరి దార మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో దార మల్లేష్ మాట్లాడుతూ మారేడుమిల్లి వర్తక సంఘం భవనంలో గిరిజన సమైక్య సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి అల్లూరి జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మండల నుండి అత్యధిక స్థాయిలో ప్రజలు ఈ సమావేశానికి తరలి రావాలని కోరారు.

పాత్రికేయులకు ధృడ సంకల్పం ఉండాలి

ఐజేయూ సెక్రటరీ జనరల్ సోమసుందర్

విశాలాంధ్ర - చింతపల్లి : వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని ముందుకు వెళ్ళే క్రమంలో పాత్రి కేయులకు ధృడ సంకల్పం ఉండాలని ఐజేయూ సెక్రటరీ జనరల్ డీ సోమసుందర్ అన్నారు. నవంబర్ 16 న జాతీయ పత్రికా దినోత్సవం ను పురస్కరించుకుని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పత్రికా దినోత్సవ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో కలసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నీడను ఇవ్వడమే, ప్రాణి కోటికి ఏ విధంగా ప్రాణ వాయువును అందిస్తాయో ఆ విధంగా పాత్రికేయులు కుల మతాలు, రాజకీయాల కతీతంగా ప్రజలందరి గొంతుకగా పని చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పాత్రికేయులు కర్తవ్యం అన్నారు. ఈ క్రమంలో ఎన్ని ఒడి దుడుకులు ఎదురైనా మొక్క ఓని సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రెస్ అకాడమీ సీఆర్ మీడియా ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ సహా అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

కేజీహెచ్లో ఫుడ్ పాయిజన్కు గరైన బాలికలను పరామర్శించిన

రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, మాజీ జీసీసీ ఛైర్మన్ ఎంవీవీ ప్రసాద్

విశాలాంధ్ర - కొయ్యూరు : రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడంతో కేజీహెచ్లో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జీసీసీ ఛైర్మన్ ఎంవివి ప్రసాద్ ఆదివారం రాత్రి పరామర్శించారు. విశాఖ కేజీహెచ్లో చికిత్స పొందుతున్న జరత హాసిని (ఆరవ తరగతి) టి.కీర్తి ప్రసన్న (10వ తరగతి) బాలికలకు అందుతున్న వైద్య సేవలపై సంబంధిత వైద్యాధి కారులను వార్డెన్ జ్యోతి హెచ్ఎం గోపాల్ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్లో ఫుడ్ పాయిజన్ జరిగి చికిత్స పొందుతున్న బాలికలు ఆరోగ్యవంతంగానే ఉన్నారని తెలిపారు. కానీ ఇలాంటి సంఘటనలు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పునరావృతం కాకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏటిడబ్ల్యూ మండలంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఫుడ్ పాయిజన్ వంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

అగ్ని ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయితీ మిరియాలవీధికి చెందిన కుంజం సత్యవతి ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది, విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి బాధితురాలు సత్యవతిని పరామర్శించి, అగ్ని ప్రమాదం ఎలా జరిగింది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వల్ల రావాల్సిన రాయితీ మీకు వస్తాదని హామీ ఇచ్చారు,సర్వం కోల్పోయిన సత్యవతికి ఎమ్మెల్యే నిత్యవసర వస్తువులు, దుస్తులు, రైసు నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంప చోడవరం నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు ముప్పన సావిత్రమ్మ, రంపచోడవరం మార్కెట్ ఛైర్మన్ లోత లక్ష్మణరావు, రాజవొమ్మంగి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గొల్లపూడి పెద్దిరాజు, మండల ప్రధాన కార్యదర్శి, వాసంశెట్టి గంగాధర్, నాయకులు, ముప్పన మోహన్ కుమార్, జెట్టి మధు, చెక్క పండు, సురేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రింతాడలో టీడీపీ మండల స్థాయి సమావేశం

విశాలాంధ్ర - జికే వీధి : గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామంలో ఏఎంసీ డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర ఇంటివద్ద మండల ధ్యక్షులు పొత్తురు కొండలరావు ఆధ్వర్యంలో మండలస్థాయి సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ ఏవిధంగా ముందుకు వెళ్ళాలి అనేవిషయం పై దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు, క్లస్టర్, వీడేలు పాండురాజు, సంకాడ గ్రామకామిటీ అధ్య క్షులు దేశగిరి గోవిందరావు, యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్,,మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ మొట్టడం లక్ష్మణరావు, పెదవలస గ్రామ కమిటీ అధ్యక్షులు పంద్ర నూకరాజు, వంచుల పంచా యితీ అధ్యక్షులు గబ్రియేలు, మొండిగడ్డ గ్రామ కమిటీ అధ్యక్షులు మాతే కామరాజ్ ,శెట్టి రామారావు, గబులంగి నాగేశ్వరరావు, లకే రామా రావు, ముర్ల భూపతి, పలు పంచాయతీ గ్రామకామిటీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

రేషన్ సరుకులు సకాలంలో అందించాలి

విశాలాంధ్ర - వై.రామవరం : మండలంలో రేషన్ లబ్ధిదారులకు సకాలం లో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తహసీల్దార్ వేణుగోపాల్ ఆదే శించారు. సోమవారం వై.రామవరం సేల్స్ డిపోను సందర్శించి లబ్ధిదారుల ఇబ్బందులను పరిశీలించారు. స్మార్ట్ రైస్ కార్డులతో వేలి ముద్రలు నమోదులో తీవ్ర జాప్యం ఏర్పడడంతో బియ్యం ఇచ్చే వరకు డిపోల వద్ద ఉండాలని సెల్స్ మేన్లకు సూచించారు.

రూ.1.84 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వైసీపీ మండల అధ్యక్షుడు గుణబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలం లోని కొమ్మంగి పంచాయతీకి చెందిన గంజిగెడ్డ గ్రామం నుండి వయా పోర్లబంద, మూలగరువు గ్రామాల వరకు 1.84 లక్షల రూపాయల నిధులతో పి ఆర్ ఐ ద్వారా నిర్మితం అవుతున్న తారు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి గుణబాబు అన్నారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ 2.3 కిలో మీటర్ల తారు రోడ్డు నిర్మాణ పనులతో ఈ మూడు (గంజి గెడ్డ, పోర్లు బంద, మూలగరువు గ్రామాల ప్రజల రహదారి సమస్య పరిష్కారం కానుందన్నారు. స్థానిక సర్పంచ్ పాంగి లక్ష్మి చొరవతో పంచా యతీలోని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడం జరుగు తుందన్నారు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమను నమ్మి ఓట్లేసిన ప్రజలకు ప్రతి గ్రామంలో రహదారి, రవాణా సౌకర్యాల కల్ప నతో పాటు మౌలిక సదు పాయాల కల్పనకు గడచిన 10 ఏళ్లుగా కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఈ మూడు గ్రామాల కు ప్రధాన సమస్యగా ఉన్న రహదారి సమస్య పరిష్కారానికి రహదారి నిర్మాణ పనులకు సర్పంచ్ పాంగి లక్ష్మి శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పంచా యతీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ వార్డు సభ్యులు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు, వైసీపీ నాయకులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, ఆయా గ్రామాలకు ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
మంగళవారం 18, నవంబర్, 2025

ప్రజా దర్బార్ ద్వారా వినతుల స్వీకరణ

విశాలాంధ్ర - పార్వతీపురం : టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంను ఎమ్మెల్యే విజయ్ చంద్ర నిర్వహించి ప్రజల నుంచి పలుసమస్యలపై అర్జీలను స్వీకరించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని రోడ్ల ఏర్పాటు, భూ ఆక్రమణలు, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, ఇంటి స్థలాలు, పక్కా ఇండ్లు, పింఛన్లు కొరకు, తదితర అంశాలపై పలువురు అర్జీల రూపంలో ఎమ్మెల్యే విజయచంద్రక ప్రజాదర్బారులో ప్రజలు తెలపగా వాటిని సంబంధించిన శాఖ అధికారులకు అందజేసి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కూడా పాల్గొన్నారు.

సిఐఐ సమ్మిట్ సూపర్ హిట్ : రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర - కురుపాం : విశాఖపట్నం వేదికగా ఈనెల 14, 15 తేదీలలో నిర్వహించిన సిఐఐ సమ్మిట్ సూపర్ హిట్‌గా ముగిసిందని తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం రాష్ట్ర విప్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాధన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రాల ప్రగతి ధ్యేయంగా సిఐఐ సదస్సు విజయవంతం కాబడిందని అన్నారు. సిఐఐ సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ 13.25 లక్షల కోట్లు పెట్టుబడులు, 613 ఒప్పందాలు, 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో చారిత్రాత్మక అడుగులు వేయబడ్డాయని అన్నారు. ఇప్పటికే గూగుల్ రాకతో విశాఖపట్నానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. సిఐఐ సదస్సు ద్వారా వైజాగ్ ఖ్యాతి మరింతగా పెరిగిందని అన్నారు. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టం ద్వారా పెట్టుబడులకు అని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధాన కారణం అని అన్నారు. అంచనాలకు మించి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు పరిగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని నిరూపితమైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబుగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని అన్నారు. ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముఖ్యంగా లోకేష్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, సిఐఐ సదస్సు విజయవంతం చేయడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని అన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్న ఉద్దేశంతో ఈ సమ్మెట్ విజయాన్ని హర్షం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కె.వి.కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, రామారావు, సురేష్, హితీష్ కుమార్, బాలు, మనోహర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీల ఖాతాలో వెయ్యాలి

విశాలాంధ్ర - అనంతగిరి : కేంద్ర ప్రభుత్వం రెండు విడతలగా 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 959 కోట్ల రూపాయలు స్థానిక సంస్థల కోసం విడుదల చేసినది, గత నెల రోజుల క్రితం అన్ టైడ్ కింద 410 కోట్ల రూపాయాలు, అలాగే టైట్ గ్రాంట్ కింద 548 కోట్లు రూపాయలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం విడుదల చేయడం జరిగినది, కావున ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీల ఖాతాల్లో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు, ఈపాటికే స్థానిక సంస్థలలో ముఖ్యంగా గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు నిధులు లేక నిధులు రాక చాలా ఇబ్బందులు పడిన పరిస్థితి అందరికీ తెలిసినదే.కనీసం కరోనా టైంలో బ్లీచింగ్ చల్లించటానికి కూడా నిధులు లేని పరిస్థితి, అలాగే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన తర్వాత కూడా గతం కన్నా కొంత మెరుగ్గా ఉన్న గతంలో వచ్చిన నిధులను అనేక నెలలు విడుదల చేయకుండా ఉన్నది ,మరల సర్పంచ్లందరూ పార్టీలకతీతంగా ఆందోళన చేసిన నేపథ్యంలో నిధులు విడుదల చేయడం జరిగినది. కావున వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ,అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ గారు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను వెంటనే గ్రామ పంచాయతీల ఖాతాలో మరియు స్థానిక సంస్థల ఖాతాలో జమ అయ్యే విధంగా అయ్యే విధంగా కృషి చెయ్యాలని కోరారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలులో ముఖ్యంగా సర్పంచుల గౌరవ వేతనం మరియు గ్రామ పంచాయతీలకు బడ్జెట్లో నిధులు పెంపుదల చేస్తామన్న హామీలను అమలు చేయాలని కోరారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.పి ఎస్వీ మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్, ఎ.ఎస్.పి మనీషా వంగలరెడ్డి సూచనల మేరకు శక్తి టీమ్ సోమవారం పార్వతీపురం బెలగాం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, ఆదిత్య స్కూల్, చాకలి బెలగాంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు, పార్వతీపురం పట్టణంలో వున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154) వారికి పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ 1972, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈగిల్ మరియు బాల్య వివాహం 1098, దయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం, ఆన్ లైన్ మోసాలు తగు జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని మార్చి 13న శక్తి యాప్ లాంచ్ చేయడమైనదని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు రామలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

ప్రపంచ అకాల శిశు జనన దినోత్సవంపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతా రామరాజు జిల్లా మండలంలోని జీడి గుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ అకాల శిశు జనన దినోత్సవం సందర్భంగా పీహెచ్సీ పరిధిలోని మొద్దులగూడెం, రాజుపేట సబ్ సెంటర్లలో ప్రజలకు అవగాహన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల శిశు జననాలు, అంటే నెలలు నిండకుండానే ప్రసవించడం దీనికి కారణం తల్లి అంటే గర్భిణీ ఆరోగ్యం, పౌష్టికాహారం లోపం, రక్తహీనత, శారీరక వ్యాయామం వంటి తగిన జాగ్రత్తలు తీసుకోక పోవడం కారణంగా నెలలు నిండకుండానే బిడ్డను ప్రసవించడం జరుగుతుందనీ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది శిశు జననాలలో, ఒకరు ఇలా నెలలు నిండకుండానే జన్మిస్తున్నారు. తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లయితే దీనిని నివారించవచ్చు అన్నారు. అందుకే గర్భం దాల్చిన నాటి నుండే తగు జాగ్రత్తలతో సరైన పౌష్టికాహారం తీసుకుంటూ రక్తహీనత లేకుండా ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణలో తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని సురక్షితం చేసుకోవాలని సూచించారు. అలానే నెలలు నిండకుండానే పుట్టిన బిడ్డకు వెంటనే ఇంకుబేషన్ సంరక్షణ, సరైన వెచ్చదనం మద్దతు అందించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని, సాధారణ బిడ్డల్లాగానే అభివృద్ధికి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బందితో పాటు ఫిమేల్ సూపర్వైజర్ పున్నమ్మ, సిహెచ్ ఓ ఉషారాణి, ఎఎన్ఎంలు వెంకటలక్ష్మి, బూబమ్మా, స్థానిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారి పనులు పూర్తి చేయాలని గిరిజనులు ఆందోళన

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలంలోని గెమ్మెలి పంచాయతీ గొడుగురాయి గ్రామంలో రహదారి పనులు పూర్తి చేయాలని కోరుతూ సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మన్నపడాల్ మాట్లాడుతూ గత వేసీపీ ప్రభుత్వంలో రూ.49లక్షలు వ్యయం మంజూరైన రహదారిని గ్రావెల్ (మట్టి)పనులు చేసి కొంత నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మిగిలిన పనులకు ఏగనామం పెట్టి వదిలేసిన కాంట్రక్టర్ అశోక్‌రెడ్డిపై అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సంఘం నిరసనతో మంజూరైన రహదారిని ఇష్టరీతిన వ్యవహరించడం సైందని కాదని మండిపడ్డారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని యేడల ఈ నెల 25న ఎంపీడీవో కార్యాలయంలో నిరసన ప్రారంభించిన పాడేరు కలెక్టరేట్‌ని ముట్టాడిస్తామని ధర్మన్నపడాల్ హెచ్చరించారు. అంతేకాకుండా అది నుంచి గొడుగురాయి గ్రామంలో నివాసం ముంటున్న రెవెన్యూ గ్రామంగా గుర్తించకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం స్పందించిన రెవెన్యూ గ్రామంగా గుర్తించి పోడు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుడు వి.పిన్నంనాయుడు, స్థానికులు నారయణమ్మ, అప్పన్నదొర, వలసం నాయుడు, వెంకు నాయుడు, కళావతి, సరరస్వతి, చిన్నమ్మ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు డెబిట్ ప్రోగామ్

విశాలాంధ్ర - గంగవరం : సోమవారం నాడు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా, విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థులకు డెబిట్ ప్రోగామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గంగవరం బాలుర హై స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొని, కార్యక్రమాన్ని జరిపించారు. న్యాయ నిర్ణేతగా గ్రంథాలయ అధికారిని బి. గంగాభవాని గారు హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తదుపరి విద్యార్థులకు స్నాక్స్ అందించి, కార్యక్రమాన్ని ముగించారు.

అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పోలీసులు మరోసారి మానవతా విలువలను పెంపొందించుకున్నారు. సోమవారం పట్టణ పరిధిలో ఒక అనాధ వృద్ధ స్త్రీమృతదేహాన్ని గుర్తించారు పాల కొండ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కైలాస్ ఆధ్వర్యంలో స్థానిక స్మశాన వాటికలో నగర పంచాయతీ పారిశుధ్య కార్మికుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు.

ఆశ్రమ పాఠశాలలు తనిఖీ

విశాలాంధ్ర - అనంతగిరి : మండలం లోని పలు పాఠశాలను రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయ్ భాస్కర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కొత్తూరు కేజీబీవి, శివలింగపురం ఆశ్రమ బాలురు పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులకు సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం బొర్రా బాలురు పాఠశాల, టోకూరు ఆశ్రమ బాలికలు, అనంతగిరి బాలికలు-1 పాఠశాలలకు వెళ్లి, పాఠ్య పుస్తకాలను చదివించి, సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

విద్యార్థి దశ నుంచే న్యాయ చట్టాలపై అవగాహన పొందాలి

విశాలాంధ్ర - కురుపాం : విద్యార్థులు కళాశాల స్థాయి నుండి న్యాయ వ్యవస్థ, చట్టాలు పై అవగాహన పొంది నిరక్షరాస్యులకు చైతన్య పరచాలని కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సౌమ్య జోస్పిన్ సూచించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు హక్కులు, న్యాయ చట్టాలు, విద్యాహక్కు లచట్టం, రక్షణ చట్టాలు పై అవగాహన కల్పించారు. అవగాహన కల్పించుకుని అవసరమైన సమయంలో చదువు లేకుండా సమస్యలు లో ఉన్న వారికి గైడ్ చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ కుమారస్వామి, న్యాయ వాదులు, స్వామి యాజులు, కుమారస్వామి, చంద్ర మౌళి పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో డాక్టర్ వరుణ్ సాయి ప్రతిభ

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణానికి చెందిన వైద్యుడు కొట్టిశ వరుణ్ సాయి ఎయిమ్స్ లో ప్రతిభ చూపాడు ఈనెల నవంబర్ 9న విశాఖలో జరిగిన ఎయిమ్స్ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో 1380వ ర్యాంకు సాధించాడు వరుణ్ సాయి ఎంబీబీఎస్ ను 2025లో శ్రీకాకుళం రిమ్స్ లో పూర్తి చేశాడు పీజీ చేయాలన్న తన కలను జాతీయస్థాయిలో మంచి ర్యాంకు సాధించడం ద్వారా తన కలను సాకారం చేసుకున్నాడు తండ్రి కొట్టిశ రాజశేఖర్ పాలకొండలో మెడికల్ దుకాణం నిర్వహిస్తూ ఉన్నారు తన కుమారుడను వైద్యనిపుణుడుగా చూడాలని చిన్నతనం నుంచి కష్టపడి చదివించారు తల్లి సత్యవతినగర పంచాయతీ మెప్మా విభాగంలో పనిచేస్తున్నారు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడంతో పూర్వపు 13వ వార్డు కౌన్సిలర్ భాసూరు సరస్వతమ్మ తో పాటు పలువురు అభినందించారు.

ధాన్యం సేకరణలో జిల్లా టార్గెట్‌ను పెంచాలి : ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర - పాలకొండ : ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణలో జిల్లా టార్గెట్స్‌ను పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పేర్కొన్నారు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది ధాన్యం సేకరణలో జరిగిన తప్పిదాలను ఈ ఏడాది పునరా వృతం కాకుండా అధికారులు సమన్వయంతో పనిచేసే చూడాలని విజ్ఞప్తి చేశారు రైతుల నుండి ధాన్యం సేకరణ రెండు లక్షల 50 వేల టన్నులకు పరిమితం చేయడం ద్వారా అపరాలు పండించే రైతులు చివరిలో పంటను అమ్ముకుంటామంటే అధికారులు లక్ష్యాలు పూర్తయ్యావని చెబు తుండడం రైతులకు గత ఏడాది తీవ్ర నష్టం వాటి ల్లింది అని అన్నారు.తత అటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని ఈ సందర్భంగా కోరారు జిల్లాలో మిల్లర్లు నేటికీ బ్యాంకు గ్యారంటీలు తీసుకోలేదని దీనితో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత జాప్యం అయ్యే అవకాశం ఉందని అన్నారు బియ్యం దిగుబడి రావడం లేదని పేరుతో క్వింటాకు ఐదు కిలోలు ధాన్యాన్ని సేకరణ పై అధికారులు నిఘా ఉంచాలని సూచించారు మిల్లర్ల దోపిడీని అరికట్టే విధంగా చర్యలు అధికారులు చేపట్టాలని కోరారు గోని సంచులు రైతులకు కావలసినన్ని అందు బాటులో ఉంచాలని మిల్లర్లు ఇవ్వకపోవడంతో బయట మార్కెట్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు గత ఏడాది చివరిలో ధాన్యం సేకరణ చేసే రైతులకు సకాలంలో రవాణా హమాలీ గోను సంచులు డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలలో పడనందున తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అప్పల నాయుడు గుర్తు చేశారు ధాన్యం రైతులు విక్రయించిన వెంటనే వారి ఖాతాలలో డబ్బులు జమలు చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు గురుబిల్లి అప్పలనాయుడు కౌవుల రైతుల సంఘ అధ్యక్షుడు కిమిడి రామ్మూర్తి నాయుడు జిల్లా ఉపాధ్యక్షుడు వావిలపల్లి రమణమూర్తి సంఘ సీనియర్ నాయకుడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రావణాసుర ప్రభుత్వం నడుస్తుంది

- హిందూపురం వైసీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన సంఘటన బాధాకరం
- పాడేరు శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

విశాలాంధ్ర - పాడేరు : పాడేరులో తన క్యాంప్ కార్యాలయం మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ హిందూపురం పార్టీ కార్యాల యంలో జరిగిన సంఘటన చరిత్రలోనే ఇది మాయని మచ్చఅని, గతంలో ఏనాడూ మా ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదనీ, హిందూపురంలో వైయస్సార్‌సీపీ ఆఫీస్‌పై దాడి, ప్రజాస్వామ్యంపైనే కూని చేశారని అన్నారు. పోలీసుల కళ్ల ముందే ఇంత జరిగినా ప్రేక్షకపాత్ర వహించడం ఒక దారుణమైతే.. తిరిగి మా పార్టీ నాయకులు, కార్యకర్తలపైనే కేసులు పెట్టడం అత్యంతదారుణమని, రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి, ఏ ఒక్క వ్యవస్థనూ గౌరవించడం లేదనీ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పక్కన పెట్టి కూటమి ప్రభుత్వం రూపొందించుకున్న రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారనీ.అవన్నీ చూస్తుంటే, ఇక్కడ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉందా...? అన్న సందేహం కూడా కలుగు తోందని అన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టు కోకపోవడమే కాకుండా జగన్మోహన్ రెడ్డి మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారనీ, ఈ ప్రభుత్వం వైద్య విద్య పట్ల పూర్తిగా విఫలం చెందిందని, గిరిజన ప్రాంతల్లో వున్న పాఠశాలల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురవు తున్నారనీ, ఎక్కడ చూసినా నాణ్యతలేని ఆహారం పెట్టి విద్యార్థుల ప్రాణాలతో ఆట లాడుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థను చెప్పుచేతల్లో తీసుకొని అహం కారంతో ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నారనీ, ఇలాంటి దాడులు, దౌర్జన్యాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడే ప్రసక్తే లేదని, కచ్చితంగా 2029 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పు చేసినవారికి చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా,జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, ప్రచార కమిటీ విభాగం కార్యదర్శి కూతంగి సూరిబాబు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి భూసారి కృష్ణారావు, మాజీపి ఏసిఎస్ చైర్మన్‌లకే రామసత్యవతి, సర్పంచులు వనుగు బసవన్న దొరా, గొల్లోరి నీలకంతం, సన్నిబాబు, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ పాత్రుడు, సీనియర్ నాయకులు తడబరికి సురేష్ కుమార్,మోద బాబూరావు, సాగిన గంగన్న పడాల్, గంగరాజు, దశమూర్తి, మహిళా అధ్యక్షురాలు కోడా సుశీల, పలాసి రామారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గిరిజన యువకుడి మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన మృతిని భార్య

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మండలంలోని మరికి పంచాయతీ కొత్త ఊరు గ్రామానికి చెందిన గిరిజన యువకుడు మండంగి భాస్కర రావు మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, భాస్కరరావు కుటుం బాన్ని ఆదుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, సీపీఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.సంగం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మృతి చెందిన గిరిజన యువకుడు మండంగి భాస్కర రావు భార్య,బిడ్డ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యానికి బానిసైన మండంగి భాస్కరరావును మద్యానికి దూరం చేస్తామని, ఆరోగ్యంగా పంపుతామని నమ్మబలికి ఒక స్వచ్ఛంద సంస్థ పార్వతీపురం వైకేఎమ్ కోలనీలో ఒక గృహం ఏర్పాటు చేసిందని ఆ కేంద్రంలో మూడు రోజుల క్రితం చేరిన భాస్కర రావు శనివారం ఉదయం మృతి చెందాడని వివరించారు. మృతిపై కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మృతుడి భార్య జయంతి మాట్లాడుతూ నాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని, ఏం జరిగిందో అర్థం కావడం లేదని, మాకు దిక్కు ఎవరని కలెక్టర్ ముందు కన్నీరు పెట్టుకున్నారు. మృతుడు పేద గిరిజన యువకుడు,వివాహం జరిగింది. ఒక వికలాంగ ఆడ బిడ్డ కూడా ఉందని కావున ఆ పేద గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, తీళ్ల గౌరీ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

20న మీడియా ప్రతినిధులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఈ నెల 20వ తేదీ శుక్రవారం జిల్లా ఆసుపత్రి క్యాంపస్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, వారి కుటుంబ సభ్యుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆరోగ్య పరీక్షలతో పాటు ప్రత్యేక గుర్తింపు కార్డులు (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) రిజిస్ట్రేషన్ జరుగుతుందన్నారు.

ఎస్టీ కమిషనర్ చైర్మన్ బొజ్జిరెడ్డికు అభినందనలు

విశాలాంధ్ర - గంగవరం : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి ప్రమాణ స్వీకారం విజయవాడలో తుమ్మలపల్లి కళా క్షేత్రం ప్రమాణ స్వీకార ఘనంగా నిర్వహించడం జరిగింది. గంగవరం మండల బిజెపి అధ్యక్షురాలు పుట్టపల్లి చిన్న లీలలమ్మ, ఎస్టి మోచ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్ల దొర జిల్లా ఎక్స్ ఉపాధ్యక్షులు నరమాల శ్రీను డిసిసిబి బ్యాంక్ జిల్లా కార్యదర్శి లోత భారతి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన రంపచోడవరం 11 మండలాల ఇన్చార్జ్ కడబాల సుధా, బిజెపి నాయకురాలు కుంజం సత్యనారాయణమ్మ రెడ్డి అర్జునరెడ్డి,కన్వీనర్ పీడతమామిడి బూతు కన్వీనర్, తదితరులుకలిసి యస్టీ కమిషనర్ చైర్మన్ బొజ్జిరెడ్డి ని అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానం చేయడం జరిగినది.

ఒడిషా సీఎం దృష్టికి కొఠియా సమస్య : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు : వివాదాస్పద ఏఓబీ సరిహద్దు అయిన కొఠియా సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తున్నానని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఎఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు.ఆదివారం పాడేరులో జరిగిన బిర్సాముండా జయంతి ఉత్సవాలలో ఒడిషా ముఖ్యమంత్రి మొహన్ చరణ్ మాఝీ ని కలిసి కొఠియా సమస్యపై చర్చించానన్నారు. ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమఫలాలు,అభివృద్ధి కార్యక్రమాలు కొఠియా గిరిజనులకు అందజేసుకోవచ్చునని సుప్రీంకోర్టు స్టేటస్కోను విధించిందనప్పటికీ ఇటీవల ఒడిషా అధికారుల దూకుడు గా వ్యవ హరించి కొఠియా గ్రామల గిరిజనులకు ఎపి ప్రభుత్వ అత్యవసర సేవలు అందకుండా అడ్డుకుంటున్నారని ఒడిషా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళానన్నారు.ఒడిషా దూకుడును ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళితే ఒడిషా ముఖ్యమంత్రి తో మాటాడారన్నారు. త్వరలోనే కొఠియా సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.

డోలీ మోతలు తగ్గించుకుంటూ వెళ్తున్నాం

రాష్ట్రంలో డోలీమోతలు లేకుండా చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అందులో భాగంగా గిరిశిఖర గ్రామాలకు సురక్షిత రహదారి నిర్మాణం చేపడుతున్నామన్నారు.గత ప్రభుత్వం గిరిశిఖర గ్రామల రహదారుల నిమిత్తం గుప్పెడు మట్టికూడా వేయలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి నేటివరకు అనేక గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించామన్నారు.గిరిశిఖర గ్రామాలన్నిటికీ ఒకేసారి రోడ్డు నిర్మాణం చేపట్టాలంటే సాధ్యపడదు కాబట్టి విడతల వారీగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు.

జలపాతాలను ఆధునీకరించి ప్రారంభిస్తున్నాం

మన్యం జిల్లాలో ప్రకృతి సోయగాల మధ్య పరవళ్ళు తొక్కిన జలపాతాలు ఉన్నాయన్నారు.అవన్నీ సహజసిద్ధంగా ఏర్పడి అనేక సంవత్సరాల నుండి చూపరులకు కనువిందు చేస్తున్నాయన్నారు. అటువంటి జలపాతాలకు రహదారి సౌకర్యం తో పాటు స్థానికంగా లభించే వాటితో నూతన హంగులు ఏర్పాటు చేసి పర్యాటకులను అధికంగా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పర్యాటకుల తాకిడి పెరిగిత స్థానిక గిరిజనులకు ఉపాధి లభిస్తుందని వెల్లడించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

పత్తి పంటను పండించే రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సి.సి.ఐ)ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర రూ.8110ను రైతులు పొందాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి కొంతమేరకు తడిచిందని అటువంటి పత్తిని అమ్ముకునేందుకు వచ్చిన రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సూచించారు. అటువంటి పత్తి ని మద్ధతు ధర కన్నా తగ్గించి అయినా కొనుగోలు చేయాలే తప్ప రైతుని తిప్పి పంపవద్దని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అన్నదాత క్షేమమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లా కాకుండా ధాన్యం కొనుగోలు డబ్బులు కేవలం రెండు నుండి 24 గంటల్లోనే రైతు ఖాతాలో జమ అవుతున్నాయన్నారు. పత్తి డబ్బులు కూడా 48 గంటల్లో గా రైతు ఖాతాలో జమ అవుతాయన్నారు. పంట ఏదైనా పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని,చివరిగింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తాదని వెల్లడించారు.రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం చేయాలని రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నవంబర్ 19 వ తేదీన రెండవ విడత అన్నదాత సుఖీభవ పథకం అమలుచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ శాఖ ఆర్‌జెడి సుధాకర్, జెడి యేసురాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, సాలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి ప్రమాణ స్వీకారం

సత్కరించిన చింతూరు డివిజన్ ఆదివాసీ జేఏసీ

విశాలాంధ్ర - చింతూరు : సోమవార విజయవాడలో తుమ్మలపల్లి కళ శేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సోళ్ళ బోజ్జిరెడ్డి నీ ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ మర్యాద పూర్వకంగా కలిసి వారికీ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆదివాసీ జేఏసీ చైర్మన్ జల్లి నరేష్, కాకా. సీతరామయ్య, పూనెం శ్రీను, పూనెం బాబురావు ఆట, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ శాఖల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : జిల్లాలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ, పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న పలు ఇంజనీరింగ్ అభివృద్ధి కార్యక్రమాలపై రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ రాజ్, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను త్వరితగతిన పూర్తి చేయాలని, గుంతలు పూడ్చాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణకు సంబందిత శాఖల అనుమతి వేగముగా లభించేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. నూతనంగా నిర్మించే రహదారులకు ప్రతిపాదనలు తయారు చేయలన్నారు. సకాలంలో పూర్తి అయిన పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. పర్యాటక ప్రదేశాలను రోడ్లతో అనుసందానం చేసి పర్యాటక అభివృద్ధికి సహకరించా లన్నారు. చేపడుతున్న నిర్మాణాలను నాణ్యతలో చేపట్టాలని, పాత పనులను పూర్తి చేసిన గుత్తేధారులకు మాత్రమే నూతన నిర్మాణాలను చేపట్టే అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాలో మూడు ఐటిడిఏ పరిధిలో పలు గ్రామాలలో జరుగుతున్న బిటి రోడ్ల, కాజ్ వే, రీటైనింగ్ వాల్, గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, భహుళ ప్రయోజక భవనాల నిర్మాణాల పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకంలో భాగంగా గ్రామ పంచాయతీలలో చేపడుతున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణాల పనులు వేగవంతం చేయాలన్నారు. పీయం జన్ మన్ పథకం ద్వారా చేపడుతున్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక శ్రద్ద వహించాలని పంచాయితీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. శిధిలమైన భవనాల ప్రదేశములో కొత్త భవనాల నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు తయారు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం ఐటిడిఏ పివో స్మరణ్ రాజ్, చింతూరు ఐటిడిఏ ఇంచార్జ్ పివో శుభం నోఖ్వాల్, పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఆరోగ్యశాఖ అధికారులు పర్యటన

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలో దారెల పంచాయితీ పరిధిలో పలు గ్రామాలలో శిశు మరణాలపై పేపర్లో వచ్చిన కథనాన్ని స్పందిస్తూ డిఎంహెచ్ఓ ఆదేశాలు మేరకు పాడేరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ చంద్రమోహన్ మరియు డాక్టర్ చైతన్య మరి అరకు ఏరియా హాస్పిటల్ డాక్టర్ ధరణి డిస్టిక్ ఇమ్యూనిజాషన్ అధికారిని కమల్ కుమారి, డిపిహెచ్ఎంఓ భూలోకమ్మ దారెల పంచాయతీ సంబంధించిన కిలగాడా పీహెచ్సీ సంబంధించిన చీకుచింత, దారెల, కుమ్మరిపుట్టు, గ్రామాల్లో చిన్నపిల్లల మరణాలు జరిగిందని పేపర్లో వచ్చిన కారణంగా పర్యవేక్షణ చేయడానికి టీం సందర్శించడం జరిగింది. ఇక్కడ ప్రొఫెసర్స్ పిల్లలందరినీ చూసి అంత ప్రమాదకరమైనది వ్యాధులు ఏమీ లేవని లేవని చలికి వాతావరణం కారణాల వలన పిల్లలకు సరిగ్గా జాగ్రత్తలు తీసుకోలేకపోవడం వలన మరియు హాస్పిటల్‌కి త్వరగా తీసుకురాకపోవడం వల్ల వేరువేరు గ్రామాలలో ఇన్ఫాంట్ డెత్ జరిగాయని అందులో ఒకటి జన్యుపరమైన వ్యాధితో కేజీహెచ్ లోనూ మిగతా ముగ్గురు హాస్పిటల్లోనూ మరణించడం జరిగింది పిల్లలను త్వరగా హాస్పిటల్ కి తీసుకురాక పోవడం వలన జరిగిందని మరియు ఒకటి ఇంట్లోనే చనిపోయింది అని వైద్యులు నిర్ధారిస్తున్నారు.

ఆదివాసీ పాస్టర్లు కమిటీ ఎన్నిక



విశాలాంధ్ర - ఎటపాక : ప్రభువు నందు దైవజనులకు హృదయ పూర్వక వందనాలు జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక సోమవారం చేపట్టారు. నూతన కమిటీ జాతీయ ముఖ్య స లహాదారులు ఉయిక పీటర్ సింగయ్య ఆదర్యంలో నిర్వహించారు. చింతూరు డివిజన్ కమిటీ ఎన్నికలో పాల్గొన జాతీయ అధ్యక్షులు కుర్సం నిరీక్షణరావు జాతీయ ఉపాధ్యక్షులు గుండి ఫిలిప్పీ, జాతీయ సెక్రటరీ మడివి ఎలీషా, జాతీయ ముఖ్య సలహాదారులు మడివజోసెఫ్, ఏపీ సెక్రటరీ మడివి కృపనిధి, కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు వాజ్జ పూర్ణచందరవు పాల్గొన్నారు. సోమవారం ఎన్నిక చేసిన నూతన కమిటీ సభ్యులు సోడి దివ్యకుమార్ ప్రెసిడెంట్ పుల్లి డానుయేల్, ఉపాధ్యక్షులు ఇర్ప ఏసుబాబు, సెక్రటరీ బంగారు రాంబాబు ట్రెజరర్ ముఖ్య సలహాదారులు, మడకం ముత్తయ్య, వాడే రాంబాబు, సోడి ఫిలిప్పీ అనువారిని ఎన్నుకొన్నారు. నేటి నుండి పూర్తి బాధ్యతలు చేపట్టినారు. డెవిజన్ కమిటీకి నాలుగు మండల ఆదివాసి పాస్టర్స్ పాల్గొన్నారు.

నాటి నిత్యావసర సరుకులు వ్యానే రోడ్డు సైడ్ కూరగాయలు అమ్మే బండి

విశాలాంధ్ర - దేవీపట్నం : బండేలే ఓడ లవుతాయి అంటే ఏమో అనుకున్నాను. నాడు వైసిపీ ప్రభుత్వంలో బ్యాంకులు ద్వారా రుణాలు ఇప్పించి నిరుద్యోగులకు సొంతంగా వ్యాన్‌లు ఇప్పించి వారికి జీతంగా కొంత మొత్తాన్ని ఇచ్చి ఒక కుటుంబానికి ఉపాధి కల్పించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అయితే అదే వాహనాలు నేడు కూరగాయలు దుకాణాలు గా తిరుగుతూ కాలం వెళ్ళబుచ్చుతున్న ఘనత నేటి ప్రభుత్వానిది. నిత్యావసర సరుకులు ఇచ్చే భాద్యత ను తగ్గించటం లోనే వారిపై ప్రభుత్వం ఎంత భాద్యత కల్గి ఉందో తెలుస్తుంది. దీన్ని మీద అధికారులు అజమాయిషీ తగ్గించేసి ఇస్తారాజ్యంగా వ్యవహరించేలా చేసింది. దీనిపై ప్రజల్లో పలు విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఇంటింటికి నిత్యావసర సరుకులను ఇప్పించిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానిది. తీసుకున్నా వాడిది పుణ్యమా లేని వాడిది దురదృష్టం లా తయారైంది. ముసలి వాళ్ళకు వికలాంగులు కు నిత్యావసరాలు ఇంటికీ తీసుకెళ్లి ఇవ్వాలి. దారిద్ర్య రేఖకు దిగువ నున్న వారి కోసం నిత్యావసర దుకాణాలు తెరిసి ఇవ్వాలిసిన ప్రభుత్వం అలా కాకుండా అనుకున్న లక్ష్యం నీరుగారెలా జరుగుతుంది. మారుమూల గిరిజన ప్రాంతంలో అయితే మరీ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనాలు తగ్గించి ప్రజా ధనాన్ని మిగిల్చాం అనుకున్నారే తప్ప. అనుకున్న లక్ష్యం నీరుగారి పోతుందని ప్రభుత్వం గమనించక పోవడం గమనార్హం.

స్పోర్ట్స్ మీట్‌లో మెరిసిన మారేడుమిల్లి విద్యార్థుల ప్రదర్శన

విశాలాంధ్ర - మారేడుమిల్లి : ఒడిస్సా రాష్ట్రంలో రూర్కెలా లోని బిర్సా ముండా అథ్లెటిక్స్ స్టేడియం లో ఐదు రోజుల పాటు నిర్వహించిన 4వ జాతీయ ఇ ఎమ్ ఆర్ ఎస్ స్పోర్ట్స్ మీట్ 2025 ఒడిస్సా లోని భగవాన్ బిర్సా ముండా జాతీయ గౌరవ్ దివస్ విజయ వంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఒడిశా ముఖ్యమంత్రి శ్రీ మోహన్ చరణ్ మాఝి ముఖ్య అతిథిగా, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జువల్ ఓరం గౌరవ అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను వారు అభినందించి ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందుకోవటం జరిగిందని ప్రిన్సిపాల్ శంకర ప్రసాద్ తెలిపారు. ఈ క్రీడా ఉత్సవంలో ఇ ఎమ్ ఆర్ ఎస్ మారేడుమిల్లి నుంచి మొత్తం 25 మంది విద్యార్థులు పాల్గొనగా 15 మంది బాలురు, 10 మంది బాలికలు వివిధ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. స్వర్ణ పతక విజేతలుగా ఎం. శ్వేత - రెజ్లింగ్, ఎ.ఆదికేశవరెడ్డి - జూడో, వి. మౌనిక - 800 మీటర్ల పరుగు పందెంలో రాణించారు. కె. స్వప్నిక, పి.భాను శ్రీ - కోకో రజత పతక విజేతలు గా కె. అఖిల్, పి. కృపాకర్ - బ్యాడ్మింటన్ డబుల్స్, పి.సిద్దార్థ రెడ్డి - వాలీబాల్,సిహెచ్. రంజిత -చెస్ కాంస్య పతకం పొందిన వారులో టి. చరణ్ శ్రీ హర్ష, సిహెచ్. అజయ్ రాజు - బ్యాడ్మింటన్ డబుల్స్, ఎం. సునీల్ దొరా - కోకో, వి. చాందిని - షూటింగ్ లో రానించారు. ఈ జాతీయ క్రీడలలో విద్యా ర్థులతో ప్రోత్స హించిన పియిటిలు విపిన్ సోలంకి, ఎస్.దీపిక వారి సేవలు ప్రశంసనీయమని ప్రిన్సిపాల్ అనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో మారేడుమిల్లి ఇఎమ్ఆర్ఎస్ ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు విజేతలు పాల్గొన్న వారిని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.

తప్పుడు రీడింగ్‌లతో ఉద్యోగులను బెదిరించడం సరికాదు

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ ఏపీఎస్ఆర్టీసీ డిపోలో బ్రీత్ అన లైజర్ మిషన్ల పనితీరుపై తమకు అను మానాలు ఉన్నాయి అంటూ ఎస్ ఎంయు ఆధ్వ ర్యంలో సోమవారం ఎర్రబ్యాడ్జీలు ధరించి ఆర్టీసీ కార్మికులు నిరసన తెలిపారు తప్పుడు రీడింగులు చూపుతున్నాయని దీని కారణంగా మద్యం అలవాటు లేని కార్మికుల కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డిపో కార్యదర్శి వి రాజేష్ పేర్కొన్నారు ఇటువంటి తప్పుడు రీడింగులు కారణంగా చాలామంది సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు డిపోలో విధులు నిర్వహిస్తున్న ఎడిసి ఎం వైకుంఠమును తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు డిపో అధ్యక్షుడు ఎం.సుబ్బారావు డిజి రావు జిల్లా ఉపాధ్యక్షుడు సిఎల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు సివిల్స్‌కి ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : సివిల్స్, మెయిన్స్,ప్రైమరీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ఎస్టీ, ఎస్సి, బిసి అభ్యర్థులకు ప్రభుత్వం ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఏపీ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాజేశ్వరి తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసి సంవత్సరాదయం లక్షలోపు ఉన్నవారు. ఈ నెల 25 తేదీలోగా దరఖాస్తులను రాజవొమ్మంగి బిసి బాలుర వసతి గృహంలో అందజేయాలని తెలిపారు,ఎంపికైన అభ్యర్థులకు విజయవాడ,ఎన్టీఆర్ జిల్లాలో ఉచిత శిక్ష అందిస్తారని తెలిపారు.

నేడు సబ్ స్టేషన్ పరిధిలో కొత్త లైన్ పనులు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో ని నర్సిపురం సబ్ స్టేషన్ పరిధిలో కొత్త పిటిఆర్ మరియు కొత్త లైన్ పనులు జరుగునని అందుకోసం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రూరల్ ఏఈ రామారావు తెలిపారు. ఈ ఈ కే. గోపాలరావు ఆదేశాల మేరకు నూతన విద్యుత్తులైన ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని మూలంగా నర్సిపురం ఫీడర్ 11 కెవి, వెంకంపేట ఫీడర్ 11 కె.వి, ఎమ్మా నగరం ఫీడర్ 11 కేవీ , బంద లుప్పి ఫీడర్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వివరించారు. ప్రధానంగా నర్సిపురం, వెంకంపేట, అఫీషియల్ కాలనీ, వసుంధర నగర్, ఎం ఆర్ నగర్, పుట్టూరు, చిన్న బొండపల్లి, పెద బండపల్లి, సూడిగం, గ్రామాల ప్రజలు సహకరించాలని అన్నారు. ఉదయం నుంచి ఈ పనులు చేయడం జరుగుతుందని సాయంత్రం వరకు కొనసాగుతాయని ప్రజలు వ్యాపారవేత్తలు సహకరించాలన్నారు.

జానపద కళల అకాడమీ చైర్మన్ గంగులయ్యకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - జీకే వీధి : మండలంలోని దారకొండ లో జరిగే జనసేన పార్టీ కార్యక్రమ పర్యటనలో భాగంగా రాష్ట్ర జానపద కళల అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపులు గంగులయ్యకు మండలంలోని రింతాడ జనసేన పార్టీ యువ నేతలు సాగిన బ్రహ్మాజీ పడాల్, మాచర్ల అనిల్ కుమార్, గబులంగి గణేష్ ఆధ్వర్యంలో రింతాడ, దుచ్చరపాలెం, ఏబులం గ్రామాలలో గంగులయ్యకు మంగళహారతులు ఇచ్చి పూలమాలాలు వేసి దుస్సాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు.

నేడు నిడగల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రమును ప్రారంభించనున్న ఎమ్మెల్యే



విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని నిడగల్లు గ్రామంలో మంగళవారం నాడు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రారంభిస్తారని మండల వ్యవసాయ అధికారి అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ములోని అధికారులు నాయకులు పాల్గొన్నాలని తెలిపారు. ఇదిలా ఉండగా ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేస్తారని మండల టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ములోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

బౌడేశ్వర ఆలయంలో నాలుగవ సోమవారం కిటకిటలాడిన భక్తులు వందలాదిగా తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర - చింతపల్లి : కార్తీక మాసంలోని ఆఖరి (నాల్గవ) సోమవారం కావడంతో మండలంలోని కిటుముల పంచాయతీ గౌడ గ్రామంలో కొలువుదీరిన శ్రీ చండీ సహిత మృత్యుంజయ బౌడేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకుడు నగేష్ శర్మ ఘనంగా పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిగా విచ్చేసిన భక్తులకు అర్చకులు శర్మ చేతుల మీదుగా పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు గ్రామస్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో గత కొని రోజులుగా దరెలా పంచాయతీ పరిధిలో పలు గ్రామాలలో ఐదు పసి పిల్లలు మరణిస్తే ముగ్గురు మాత్రమే చనిపోయారని అధికారులు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని ఆమె తెలిపారు. ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన పసిబిడ్డలు ఊపిరాడక చనిపోతున్న నేపథ్యంలో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం పరామర్శించారు. అక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు అస్వస్థకు గురైన కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులనూ పరామర్శించారు. పసివాళ్లు మొగ్గల్లా రాలి పోతున్నా కూటమి ప్రభుత్వం కనీసం స్పందించక పోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ పరిధిలో ఐదుగురు పసివాళుచనిపోతే ప్రభుత్వం ముగ్గురు మాత్రమే చనిపోయారని తప్పుడు నివేదిక ఇచ్చిందన్నారు. ఆదివాసి తల్లుల గర్భశోకం కూడా కూటమి ప్రభుత్వానికి కనిపించకపోవడం దురదృష్ట కరమన్నారు. ఆదివాసీలు కదా వాళ్ళు చనిపోతే వచ్చిన నష్టం ఏమిటి అనే భావన కూటమి ప్రభుత్వ పెద్దల్లో ఉన్నట్టు ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు వెనువెంటనే స్పందించి యూనివర్సిటీ నుంచి శాస్త్రవేత్తలను తీసుకొచ్చి పరిశోధన చేసినటువంటి పరిస్థితులను మనం చూసామన్నారు. ఈ రోజు ఐదుగురు చిన్నారులు చనిపోతే కనీసం జిల్లా వైద్యాధికారి కూడా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని అంచనా వేయని నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గిరిజనుల కోసం కేజీహెచ్‌లో ప్రత్యేకంగా కేటాయించిన ఎస్టీసెల్ లకు కూడా ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం దురదృష్ట కరమన్నారు. ఏ సమయంలో ఎవరు ఆసుపత్రికి వస్తారో తెలియని నేపథ్యంలో ముందుగా నిధులు హాస్పిటల్ ఖాతాలో ఉంచాల్సిన ప్రభుత్వం బకాయిలు పెట్టడం మరింత దారుణం అన్నారు. గిరిజనులు అంటే ఎంత చిన్నచూపు ఉందో ఒకసారి మనం ఆదివాసి బిడ్డలు ఆసుపత్రికి వస్తే వారికి చెల్లించే డబ్బులును లెక్క చూస్తే మనకు అందరికీ అర్థమవు తుందన్నారు. ఏ ఒక్కరికి సరైన వైద్యం అందించకపోగా కనీసం అందించాల్సిన వైద్యం కోసం ఉంచాల్సిన డబ్బుల్ని కూడా బకాయిలు పెట్టడం వల్ల వైద్యులు గిరిజనులకు వైద్యం అందించడం లేకపో తున్నారన్నారు. ఎస్టీసెల్లో చేరిన గిరిజనులు వారంతా బయట నుంచి మందులు తెచ్చుకొని వైద్యులకు అందిస్తే అప్పుడే వారు వైద్యం అంది స్తున్నారని తెలిపారు. ఇంతకన్నా దురదృష్టకరం ఇంకేముంటుంది అన్నారు. కేవలం 18 రూపాయలు కూడా చెల్లించ లేరా ఎస్టీ సెల్‌కు ఏడాది కాలంగా బకాయిల పడ్డ విషయాన్ని 15 రోజుల క్రితం తాను గుర్తించి ఐటిడిఏ పిఓతో మాట్లాడితే ఆ విషయం నిజమేనని ఆమె ఒప్పుకున్నారని అన్నారు. తమ పార్టీ ఒత్తిడితో ఇటీవల ఆరు నెలల బకాయిలు విడుదల చేశారని ఇంకా నాలుగు నెలల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్టీ సెల్ కి వచ్చే వారి వైద్యానికి ఎంత అవసరమైతే అంతా వెచ్చించేలా అనుమతులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ఈ రోజు ఆ పరిస్థితి లేకపోవడం దురదృష్టకరమన్నారు. అదనంగా లేకపోగా బకాయిలు పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. వాస్తవానికి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మన్యం పార్వతీపురం జిల్లా పార్వతీపురం ఐటిడిఎ ల నుంచి చెరొక రూ. 1.50 లక్షల చొప్పున మొత్తం మూడు లక్షల రూపాయలు ఒక నెలకు ఎస్టీలకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. అంటే ఉత్తరాంధ్రలో ఉన్న గిరిజనులు అందరికీ కలిపి నెలకు రూ. 3 లక్షల కూడా వెచ్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదన్నారు. ఈ లెక్కన ఏడాదికి రూ.33 లక్షలు రోజువారి చూసుకుంటే ఒక్కొక్క రోగికి కేవలం 18 రూపాయల 86 పైసలు మాత్రమే ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని ఇవి కూడా గిరిజనులపై వెచ్చించడం ఎందుకు అనే భావనతో ఎస్టీ సెల్‌కు బకాయిలు పెడు తుందన్నారు. ఇది దురదృష్ట కరమని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ప్రవర్తించ కుండా వ్యక్తులు వారి వల్ల వచ్చే ఆదాయ మార్గాల ఆధారంగా వైద్యం అందించే విధానాన్ని పాటిస్తుందని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. గిరిజనులు అమాయకులని వారికి వైద్యం అందించక పోయిన పర్వాలేదని దృక్పథంతో ప్రభుత్వం వ్యవహరి స్తుందన్నారు. ఈ కార్య క్రమంలో అరకు పార్లమెంటరీ సభ్యురాలు గొట్టేటి మాధవి, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు పాల్గొని గ్రామాల్లో పర్యటించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - బెలగాం : ఎపిఎన్జీవో అసోసియేషన్ ఛైర్మన్ జివిఆర్ఎస్ కిషోర్ ఎన్నికల అధికారిగా ఎపి పంచా యతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలను సోమవారం పార్వతీపురం పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా పూర్వపు ఏపీ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ గడిచిన మూడేళ్లలో ఎదుర్కొన్న సవాళ్లు గురించి తెలిపారు. అనంతరం ఎపి పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కె. సంజీవరావు, జనరల్ సెక్రటరీగా జి.చంద్రమౌళి, వైస్ ప్రెసిడెంట్‌గా డబ్ల్యూ వివిఎస్ఎస్ శర్మ, కోశాధికారిగా వి.మౌనిక, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి.కళ్యాణి దుర్గ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గం సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులర్పించారు. ఏపీ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే.సంజీవరావు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

నూతన తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలానికి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీక రించిన శ్రీనివాసరావుని మర్యాద పూర్వకంగా రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివ బాబు మండల వై.కా.పా ఎస్టి విభాగం నాయ కులు పెనుబల్లి కోటేశ్వర రావు, సోడే ప్రసాద్‌రావు కలిశారు. ఈ సందర్భంగా మండలంలో అసైన్మెంట్ ప్రభుత్వ భూముల్లో ఎప్పటినుంచో అనుభవ దారులుగా ఉన్న గిరిజనులకు గత ప్రభుత్వం పట్టాలు జారీ చేసి ఉన్నప్పటికీ, ఇంకా కొన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వీటితోపాటు ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు కూడా పరిష్కరించాలని కోరారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో కన్నాయిగూడెం వార్డ్ మెంబర్ పెనుబల్లి వెంకటేష్, బట్ట రవికుమార్, ఎంబడి వినోద్ కుమార్, పద్దం దేవరాజు, పద్దం శేఖర్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీపీ పద్మా మృతి

ఫైల్ ఫోటో

విశాలాంధ్ర- జి.మాడుగుల : మండలంలోని మాజీ ఎంపీపీ కొర్రా పద్మా అనారోగ్యంతో అదివారం రాత్రి విశాఖ కేజీహెచ్‌లో మృతి చెందారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పద్మాను విశాఖ కేజీహెచ్‌కు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. పరిస్థితి విషమించి ఆదివవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె స్వస్థలం గడుతూరు పంచాయతీ గానుగురోళ్లు. గత స్థానిక ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థినిగా ఎంపీటీసీ సభ్యురాలుగా గెలుపొంది. అనుహ్యంగా టీడీపీ మద్దతుతో రెండున్నరేళ్లుగా ఎంపీపీగా కొనసాగారు. పార్టీ ఆదేశాల మేరకు ఒప్పందంపై ఎంపీపీ పదవీని రాజీనామా చేసి ప్రస్తుతం గడుతూరు పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలుగా కొనసాగుతు వచ్చారు. ఆమె మృతి పట్ల టీడీపీ నాయకులతో పాటు పలు రాజకీయ నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాల జాడలేదు...మిల్లర్లు బ్యాంకుల గ్యారంటీలు తీయలేదు

గోనెసంచులులేవు... రవాణాపై స్పష్టమైన ప్రకటన లేదు

దళారులద్వారా ఉభయగోదావరి జిల్లాలకు తరలిపోతున్న ధాన్యం

విశాలాంధ్ర - పార్వతీపురం : ఖరీఫ్ సీజన్ చివరిదశకువచ్చి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వరికోతలు ముమ్మరంగా జరిగి పచ్చిధాన్యం చాలావరకు దళారుల ద్వారా ఉభయ గోదావరి జిల్లాలకు పెద్ద ఎత్తున తరలిపోతున్న పట్టించుకున్న నాధుడు లేదన్నది యదార్థం. జిల్లాలో ఇంతవరకు కనీసం ఐదుశాతం మిల్లుల యజమానులు కూడా బ్యాంకుగ్యారంటీలు తీయకపోవడం, సచివాలయాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, రైతులకు గోనెసంచులు అందుబాటులో లేకపోవడం, ధాన్యం ఎలాతరలించాలో స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వలన రైతులు ప్రభుత్వం కంటే దళారులనే నమ్ముకుని ఎంతో కొంత తగ్గించి అమ్మకాలు చేయడం చాలా గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అధికారులు ఏదో రకరకాల కథలు చెప్పడం తప్ప క్షేత్రస్థాయిలో జరుగుచున్నది ఏమిటన్నది ఎవరు చూడడం లేదన్నది జగమెరిగిన సత్యం. చాలా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతున్నదన్నది కాగితాలకే తప్ప వాస్తవముగా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి మిల్లులకు రైతులు తరలించే విధానము నూటికి 90శాతం జరగడం లేదన్నది యదార్థం.ధాన్యం సిద్ధం కావడంతో రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన రైతులు వాతావరణ పరిస్థితుల వలన ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయకపోవడంతో దళారులను ఆశ్రయిస్తున్నట్లు పలువురు రైతులు తెలిపారు. ధాన్యాన్ని ఉంచేందుకు గతంలో ఉండే విధంగా ప్రత్యేకమైన మౌలిక సదుపాయాలు లేక అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలుపుతున్నారు. రైతులు కోతమిషన్ల ద్వారా ధాన్యాన్ని కోసి పంట పొలాల వద్దనే దళారులకు చాలాచోట్ల విక్రయించడం సర్వత్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఖరీఫ్ సీజన్ ధాన్యంసేకరణలో గతసంవత్సరంలో జరిగిన లోపాలను ఈసంవత్సరం పునరావృద్ధం కాకుండా చూడాలని, రైతులు పండించే ధాన్యానంతటిని కొనుగోలు చేయాలనిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.పార్వతీపురం మన్యం జిల్లాలో రైతులు పండించిన మొత్తం వరి పంటను కాకుండా 2లక్షల50వేల టన్నులకు పరిమితం చేయటం వల్ల అపరాల పంట పండించే రైతులు చివరిలో చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా జిల్లాలో పండిన మొత్తం ధాన్యాన్ని సేకరించే విధంగా, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ రైతులను జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. జిల్లాలో మిల్లర్స్ నేటికీ బ్యాంకు గ్యారంటీలు తీసుకోకపోవడంతో ధాన్యం సేకరణ ప్రక్రియ ఆలస్యం అయ్యేవకాశంఉందని ఆయన తెలిపారు. బ్యాంకు గ్యారంటీలు విషయంలో ఉభయగోదావరి జిల్లాలో ఇచ్చే ఐదు శాతం మన జిల్లాలో ఇవ్వడంలేదని మిల్లర్లు ముందుకు రావడంలేదని, దీనిపైఅధికారి యంత్రాంగం స్పందించాలని డిమాండ్ చేశారు.గోనె సంచులను మిల్లర్స్ పూర్తిగా ఇవ్వకపోవడం వలన రైతులు ప్రైవేట్ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేసి ధాన్యాన్ని తరలించవలసి వస్తుందని, దీనివల్ల అదనపు భారం రైతులపై పడుతోందన్నారు. రైతులకు కావలసినన్ని గోనె సంచులను అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.గత సంవత్సరం చివరి దశలో ధాన్యం సేకరణ చేసిన రైతులకు సకాలంలోరవాణా,హమాలి,గోనె సంచుల డబ్బులు రైతుల అకౌంట్లో పడకుండా ఇబ్బందులు పాలయ్యారని అప్పలనాయుడు గుర్తుచేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని, దళారుల నుండి రక్షించాలని, అన్ని మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు తీసే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులు కావలసిన పూర్తి గోనే సంచులు సరాఫర్ చేయాలని, రైతులకు ట్రాన్స్పోర్ట్ చార్జీలు, హమాలీ చార్జీలు కూడా సకాలంలో చెల్లించాలని రైతు సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని శివాలయాలన్నీ శివన్నామస్మరణతో సోమవారంనాడు కిటకిటలాడాయి.ఓం నమఃశివాయనమః, ఓం హరహర మహాదేవ...శంభో శంకర, ఓం కాశీవిశ్వేశ్వస్వామీ, ఓం అరుణాచలఈశ్వర, ఓం శ్రీశైలం మల్లిఖార్జునస్వామి, ఓం సువర్ణముఖేశ్వరస్వామి, ఓం రామలింగేశ్వరస్వామి, ఓం భువనేశ్వర స్వామి, ఓంకన్యకాపరమేశ్వరస్వామి ఇలా పలుపేర్లతో శివున్నిస్మరిస్తూ భక్తులు వేకువజామునుండే ఆలయాల వద్దకు చేరుకుని భక్తిశ్రద్ధలతో శివుడుకి పూజలను నిర్వహించారు. కార్తీకమాసం చివరిసోమవారం కావడంతో నదీస్నానాలు చేయడంతోపాటు నదుల్లో అరటిడొప్పలలో నదిలో దీపాలు విడిచిపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సీతానగరంలోని శ్రీసువర్ణముఖేశ్వర స్వామిఆలయం సువర్ణముఖినది పరివాహక ప్రాంతంలో ఉండటం, ఇక్కడ ఉత్తరాయణం వైపు నది ప్రవహించడంతో భక్తులు నదీస్నానాలు చేసి శివున్ని దర్శించుకున్నారు. మండలంలోని కాసాపేట, లచ్చయ్యపేట, గుచ్చిమి, మరిపివలస, నిడగల్లు, బూర్జ, గాదెల వలస, జానుమల్లువలస,తామరఖండి, గెడ్డలుప్పి, కృష్ణరాయపురం, సుమిత్రాపురం గ్రామాల్లోని శివాలయాలన్నీ శివన్నామస్మరణతో కిటకిటలాడాయి.

పిజిఆర్ఎస్ లో ప్రతీ దరఖాస్తుకు ప్రాధాన్యత

అర్జీదారునికి సత్వర న్యాయమే లక్ష్యంగా పని చేయాలి

కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : పిజిఆర్ఎస్ కు వచ్చిన ప్రతీ దరఖాస్తుకు అధిక ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా రెవిన్యూ అధికారి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ లతో కలిసి అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. రెవిన్యూ అర్జీలను జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత,సమర్థతను పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు. అర్జీదారులు పిజిఆర్ఎస్ పోర్టల్, మీ సేవా కేంద్రాలు ద్వారా తమ సమస్యలను సులభంగా నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుల్లో కొన్ని :

పార్వతీపురం పట్టణానికి చెందిన చింతాడ అనంతరావు తనకు పెన్షన్ మంజూరు చేయాలని వినపత్రం సమర్పించారు. కురుపాం మండలం ఆవిరి గ్రామానికి చెందిన ఎ. రాజారావు తాను ఇంటర్మీడియట్ పూర్తి చేశానని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని అర్జీ అందజేశారు. జియ్యమ్మవలస మండలం కొత్తవలస గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ పోస్టు ఖాళీగా ఉందని, స్టాఫ్ నర్స్ శిక్షణ పూర్తి చేసిన తనకు ఆ పోస్ట్ కి అర్హత మేరకు అవకాశం కల్పించాలని కె. సౌందర్య కోరారు. అదే మండలం చినమేరంగి గ్రామానికి చెందిన ఎస్. చక్రవర్తి సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.సర్వేనెంబర్ 126/1,127/1,127/2,125 లో ఎం.7.50 సెంట్లు భూమిని వేరే వారు ఆక్రమించారని, విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన బి. సూరమ్మ దరఖాస్తు అందజేశారు. గ్రామ సర్వే నెంబర్ 111/1లో 0.35 సెంట్లు, సర్వే నెంబర్ 115లో 0.55 సెంట్లు భూమి తనకు ఉందని, రెవెన్యూ రికార్డుల్లో వేరే వారి పేరు నమోదయిందని తప్పులను సవరించాలని గత 6 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి కొండపోడు పట్టా మంజూరు చేయాలని మక్కువ మండలం శంబర గ్రామానికి చెందిన ఎ. సంతోష్ వినతిపత్రం సమర్పించారు. సర్వే నెంబర్ 72లో ఎం. 12.70 సెంట్లు భూమికి పొజిషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని మక్కువ మండలం సిమిడివలస గ్రామానికి చెందిన ఎం. తవిటన్న దొర దరఖాస్తును కలెక్టర్ కు అందజేశారు. పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామ రెవెన్యూలో సర్వేనెంబర్ 263-5 లో గల భూమి ఆక్రమణకు గురైందని ఆక్రమణలు తొలగించి తగు చర్యలు తీసుకోవాలని డి. అప్పారావు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ వికలాంగులకు వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించే ఉద్యోగుల ఆరోగ్యం ముఖ్యం

91 మంది అధికారులకు ఉచిత వైద్య సేవలు

కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి



విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : నిత్యం ప్రజలకు సేవలందించే అధికారులు, ఉద్యోగుల ఆరోగ్యం కూడా ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి తెలిపారు. అందుకోసమే ఈ ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఆసుపత్రిలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల కొరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవలు అందించే అధికారులు పనుల ఒత్తిడిలో తమ ఆరోగ్యం గురించి పట్టించుకోరని, తద్వారా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, వాటికి సరైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అందుకే జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి సహకారంతో ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య పరీక్షలతో పాటు అభా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని అన్నారు.

సద్వినియోగం చేసుకున్న 91 మంది ఉద్యోగులు :

ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో 91 మంది జిల్లా అధికారులు, ఉద్యోగులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారని అన్నారు.వాటి వివరాలు ఇలావైద్య శిబిరానికి హాజరైన అధికారులు, ఉద్యోగులు 91మంది, అభా రిజిస్ట్రేషన్లు 91. ఈసిజి చేయించుకున్న వారు 49 మంది. ల్యాబ్ పరీక్షలు చేయించుకున్న వారు 69 మంది. హైపర్ టెన్షన్ గుర్తించిన వారు 23 మంది. డయాబెటిస్ గుర్తించిన వారు 23 మంది.రిఫరల్స్ :కార్డియాలజీ 13మంది, గ్యాస్ట్రోఎంటరాలజీ 1, క్యాన్సర్ స్క్రీనింగ్ 2, న్యూరాలజీ 1.

నవంబర్ 20న మీడియా వారికీ వైద్య పరీక్షలు : నవంబర్ 20వ తేదీ శుక్రవారం జిల్లా ఆసుపత్రి క్యాంపస్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, వారి కుటుంబ సభ్యుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్య పరీక్షలతో పాటు ప్రత్యేక గుర్తింపు కార్డులు (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) రిజిస్ట్రేషన్ జరుగుతుందన్నారు.

వైసీపీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర -పార్వతీపురంటౌన్ : హిందూపురం వైసిపి కార్యాలయం టిడిపి నాయకుల దాడిని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న హిందూపురం వైసిపి కార్యాలయం పై టిడిపి నాయకులు చేసిన దాడిని తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామని కార్యాలయం లోపల ధ్వంసమైన ఫర్నిచర్, పగిలిన గాజులు, విరగ్గొట్టిన సామగ్రిని చూసిన సభ్య సమాజం అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అనీ అనుమానం వ్యక్తం చేస్తూన్నారన్నారు.వైసీపీ కార్యాలయంపై టీడీపీ గూండాలు పన్నిన దాడి అత్యంత హేయమైనదన్నారు. ప్రజాస్వామ్యం పట్ల ప్రజల పట్ల సద్భావం లేని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంతవరకు ఈ దాడిని ఖండించకపోవడం చాలా బాధాకరం, అసలు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉన్నదా లేక రాక్షసి పాలన కొనసాగుతున్నదా అన్న సందేహం అయితే ప్రజల్లో బాగా ఉన్నది అంతేకాకుండా చంద్రబాబు నాయుడు చేతకాని పాలనతో రాష్ట్ర ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధించడం, అక్రమంగా జైలుకు పంపించడమే కాకుండా ఇప్పుడు ఏకంగా పార్టీ కార్యాలయాల పైన దాడులు చేయడం అత్యంత హేయమైన చర్యగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా చంద్రబాబు తన బుద్ధి మార్చుకోకపోతే ఎల్లకాలం మీ ప్రభుత్వమే అధికారంలో ఉండదన్న విషయం స్వయానా మీ అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేసి ఉన్నారు కాబట్టి ఇంతకు రెండింతలో రేపు మీరు తప్పక అనుభవించక తీరకమానరు అనే సూటిగా చంద్రబాబునాయుడు హెచ్చిరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, సీతానగరం జడ్పిటిసి మామిడి బాబ్జి, వైస్ ఎంపీపీ బంకురి రవికుమార్, పార్టీ ప్రతినిధులు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు. సర్వీశెట్టి శ్రీనివాసరావు, షేక్ షఫీ, కోల సుధాకర్, చందక ఆనంద్, బంకపల్లి వాసుదేవరావు, ముని మన్మధరావు, బంకురి శంకరరావు, షేక్ జలాల్, ఏంగ్రాప్ తిరుపతిరావు, పెంద శ్రీదేవి, రమన, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీ సహాయంతో విద్యార్థిని ఆచూకీ లభ్యం

తల్లితండ్రుల చెంతకు చేరిన హారిక

విశాలాంధ్ర బిపార్వతీపురం రూరల్: కాలేజీకి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన విద్యార్థిని తిరిగి సాయంత్రమైనా ఇంటి ముఖం పట్టకపోవడంతో ఆందోళన చెందినా ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగ ప్రవేశం చేసిన ఖాకీలు వారి వద్ద ఉన్న టెక్నాలజీని ఉపయోగించి అత్యంత చాకచక్యంగా విద్యార్థిని ఆచూకీ అత్యంత కష్టతర పరిస్థితుల్లో ఛేదించారు. ఎట్టకేలకు విద్యార్థిని ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఎందుకు సంబంధించి రూరల్ సీఐ పీ రంగనాథం సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలను వివరించారు. బలిజిపేట మండలం అరసాడ గ్రామానికి చెందిన వంగపండు హారిక ఈనెల 5వ తేదీన ఇంటి నుంచి బయలుదేరి బొబ్బిలి పట్టణం కలవరాయి కాలేజీకి వెళ్లి వస్తానని చెప్పి బయలుదేరింది. తిరిగి హారిక ఇంటికి చేరకపోవడంతో ఆందోళన చెందిన ఆమె తండ్రి వంగపండు వెంకట్ నాయుడు అదే రోజు బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విద్యార్థిని అదృశ్యం అంటూ పోలీసులు జీరో ఎఫైర్ నమోదు చేసి, దాన్ని బలిజిపేట పోలీస్ స్టేషన్ కు ఈనెల 7వ తేదీన బదిలీ చేశారు. విద్యార్థిని అదృశ్యాన్ని సవాల్గా భావించిన మన్యం జిల్లా పోలీసులు ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేశారు. విద్యార్థిని అదృశ్యం కేసు ఛేదించేందుకు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఐదు బృందాలను నియమించారు. ఇందులో నాలుగు బృందాలను వివిధ ప్రాంతాలకు పంపించగా ఒక బృందాన్ని టెక్నికల్ బృందంగా ఏర్పాటు చేసి విద్యార్థిని యొక్క సెల్ ఫోన్ ఆధారితంగా పనిచేశారు. ఈ టెక్నికల్ విభాగం ఎంతో దోహద పడింది కేసు ఛేదించడం ఒక విధంగా కష్టతరమైనప్పటికీ విద్యార్థిని హారిక మన ఫోన్లోనే సిమ్ కార్డును పారవేయడం వైఫైతో ఇతరులతో చాటింగ్ చేయడము జరిగింది. చివరకు విద్యార్థిని హారిక బెంగళూరు రైల్వే స్టేషన్లో వైఫైతో చాటింగ్ చేస్తున్న విషయం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెక్నికల్ విభాగం వారికి సిగ్నల్ ద్వారా ఆచూకీలాభ్యమైంది. ఈ విషయాన్ని విద్యార్థిని కోసం అన్వేషిస్తున్న ఒక బృందానికి సమాచారం ఇవ్వగా వారు బెంగళూరు ఆర్పిఎఫ్ జిఆర్పిఎఫ్ సహకారంతో అత్యంత చాకచక్యంగా అదృశ్యమైన విద్యార్థిని హారికను పట్టుకున్నారు. ఎట్టకేలకు హారిక ఆచూకీ లభ్యమై కుటుంబ సభ్యులకు క్షేమంగా పోలీసులు అప్పగించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీస్ శాఖలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ అనేక కేసులు ఛేదించడంలో ఎంతో కీలకంగా ఉపయోగపడుతుందటంలో ఈ సంఘటనే ఉదాహరణగా తీసుకోవచ్చు.

పంచాయితికి పన్ను చెల్లించిన పర్యాటక శాఖ

విశాలాంధ్ర-చింతపల్లి:ఆంధ్రా కశ్మీర్ లంబసింగి లోని ప్రభుత్వ పర్యాటక శాఖ (హరిత హిల్ రిసార్ట్స్) పంచాయతీకి పన్ను చెల్లించింది. లంబసింగి లో ఉన్న ఎ.పి.టి.డి.సి రిసార్ట్స్ గడిచిన రెండేళ్ల నుండి చలానా ద్వారా పంచాయితీ పన్ను 6.78, 297 (ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల రెండు వందల తొంబై ఏడు రుపాయిలు) ను కట్టిన రశీదును పంచాయితి కార్యదర్శి పి. అప్పల రాజు, మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్, గ్రామ పెద్ద రావుల నూకరాజు ల సమక్షంలో స్థానిక పర్యాటక శాఖ మేనేజర్ సూరెడ్డి అప్పల నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా రిసార్ట్స్ మేనేజర్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ (హరిత) రిసార్ట్స్ వలన స్థానికంగా ఉన్న పది మంది గిరిజనులు ఉపాధి అవకాశాలు పొందుతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- పార్వతీపురంరూరల్: కుష్టు వ్యాధి లక్షణాలు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండలంలోని బంద లుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శంకర్రావు అన్నారు. పీహెచ్సీ పరిధిలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఏర్పడడం, చేతుల నుంచి వస్తువులు జారిపోవడం, చెవులపై వీపుపై పెదాలపై నొప్పిలేని బొడిపెలు కనిపించడం, అరిచేతులు అరికాలు స్పర్శ కోల్పోవడం వేడి చల్లటి నీళ్లు గుర్తించకపోవడం, కాలి చెప్పులు జారిపోవడం, వ్యక్తికి తెలియకుండానే కాళ్లు చేతులపై బొబ్బలు రావడము వీటి యొక్క ప్రధాన లక్షణాలని వీటిని ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు పొందాలన్నారు. మరింత ముఖ్యంగా అరికాళ్ళ వేలు, చేతుల వేళ్ళు వంకర్లు తిరగడం వంటి లక్షణాలను కుష్టు వ్యాధి యొక్క ప్రధాన లక్షణాలుగా గుర్తించాలని సూచించారు. అనంతరం అనేకమందికి ఒంటిపై గల పలు రకాల మచ్చలను పరీక్షించారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న కుష్టి వ్యాధి సర్వేను పక్కాగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు అనంతరం వెంకటరెడ్డి పేట గ్రామంలో జరిగిన 104 శిబిరాన్ని సందర్శించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఇందులో గ్రామానికి చెందిన 65 మంది వృద్ధులకు దీర్ఘకాలిక రోగాల పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

దుగ్గేరు పోరాట అమరుడు కామ్రేడ్ జెన్ని తిరుపతి వర్ధంతి సభ

విశాలాంధ్ర-మక్కువ: రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షరాలు కామ్రేడ్ సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ గిరిజన ప్రజలపై జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలు, అన్యాయాలు సహించలేక సంఘంలో చేరి ఉద్యమంలో చురుగ్గా పాల్గొని కామ్రేడ్ జనితిరపతి అమరుడైనాడు. గిరిజన ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించాలని దోపిడీ, పీడనలేని సమాజం కోసం తిరుపతి కలలు కన్నాడని అన్నారు. దుగ్గేరు ఏరియాలో సంఘం ప్రవేశించే నాటికి గిరిజనులు పాలేరులుగా తమ సొంత భూమిలోనే కూలీలుగా మారి జీవిస్తున్న స్థితి ఉందని. ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలతో కొండబంజర్లు, పోడు భూములు సైతం కోల్పోయి నిరుపేదలుగా ఉన్నారని. అటవీ ఉత్పత్తులను సేకరించి సంతల్లోకి తీసుకువస్తే షావుకారుల, జిసిసి అధికారులు మోసాలకు గురయ్యే వారిని కనీస సౌకర్యాలకు కూడా నోచుకోక అరకొరా వచ్చిన కూలీలు ఉండటంతో కూలి రేట్ల సమ్మె, పాలేరుల సమ్మె, మొదలుకొని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆక్రమణలో ఉన్న గుంటుభద్ర, మూలవలస, పనసభద్ర, మెండంగి, భాగుజోల, ఆలగురువు, కొంజుపాక గ్రామాలకు ఆనుకుని ఉన్న సుమారు 400 ఎకరాలలో నీలగిరి, అకేసియా, టేకు ప్లాంటేషన్ ను నరికి గిరిజనులు స్వాధీన పరుచుకున్నారని ఆ చైతన్యంతో ఇంకా అనేక హక్కుల సాధించుకున్నారని ఇప్పుడు మరలా అటువంటి పోరాటం చేసి ఈ పంపుడు హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ ను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.పంపుడ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ రాయల సుందర్ రావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు వలన దాదాపుగా 1000 ఎకరాల నుంచి 1500 ఎకరాల వరకు భూమి అవసరమని దీని ద్వారా అనేక గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని అన్నారు. అలాగే ఇక్కడ ఉండే గిరిజనులకు, గిరిజనేతర రైతులకు, పర్యావరణానికి చాలా నష్టం చేకూరుతుందని అన్నారు. కొన్ని ప్రైవేట్ కంపెనీల లాభాల కోసం ఇంతమంది గిరిజనుల జీవనాధారమైన అడవిని భూమిని నాశనం చేయడం ప్రభుత్వాలకు తగదని అన్నారు. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఇటువంటి ప్రలోభాలకు లొంగకుండా పోరాడుతానని నా వెనుక మీరందరూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరు వర్మ రైకూసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. శ్రీను నాయుడు, మోనంగి భాస్కర్ రావు, యు ముత్యాలు రైకూసం జిల్లా ఉపాధ్యక్షులు అసిరి, వెంకటస్వామి గిరిజన నాయకుల మర్రి చెంచు, పీడిక అప్పారావు తదితరులు అలాగే వివిధ గ్రామాల నుండి వెయ్యి మంది గిరిజనులు, రైతులు పాల్గొన్నారు. గిరిజన కళాకారులు గిరిజన నృత్యరూపకాలు కింద్రి ప్రదర్శించారు.

స్వచ్ఛ పార్వతీపురం - మనందరి లక్ష్యం

విశాలాంధ్ర - పార్వతీపురం : స్వచ్ఛ పార్వతీపురం మనందరి బాధ్యతని పట్టణాన్ని సుందరీకరించడానికి ప్రతీ ఒక్కరు నా ఊరు నా బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పంచాయతీలు, గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహనా కల్పించాలని సూచించారు. నా ఊరు - నా బాధ్యత కార్యక్రమం చేపట్టి ఊరులోని రోడ్లపై చెత్త వేయకుడా కృషి చేయాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ చెప్పారు. అదే విధంగా వీధులకు సీసీ రోడ్లు వేస్తే అందంగా ఉంటాయని, మట్టి రోడ్లు ఉండే చోట్ల శుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం గ్రామ ప్రజలకు, యువతకు అలవాటు చేయాలని పేర్కొన్నారు. ఈ ఊరు నాది నా ఊరుని పరిశుభ్రంగా ఉంచుకుంటాననే ప్రతిజ్ఞ చేయాలని కోరారు. దుకాణాల వద్ద ప్లాస్టిక్ వాటర్ బాటల్స్ పడేయకుండా దుకాణదారుడే బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. శుభ్రతలేని దుకాణాల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి మండలంలో రెండు గ్రామాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్స్ రావాలంటే కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండాలని, అప్పుడే ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహిస్తారని చెప్పారు. రికార్డులు పక్కాగా ఉండాలని, ప్రతీ కార్యాలయంలోనూ గ్రీవెన్స్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, కాలేజీలు, స్వచ్ఛంద సంస్థలు మరియు యువజన సంఘాలు స్వచ్ఛ పార్వతీపురం కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల వ్యాధులను నివారించవచ్చని, ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుందని తెలిపారు. మున్సిపాలిటీ, పంచాయతీ, గ్రామ వార్డు సిబ్బంది వారం రోజుల్లోగా మీ పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే వారం నుండి తాను ప్రతీ గ్రామంలోనూ పర్యటిస్తానని పరిసరాలు శుభ్రంగా లేని పక్షంలో ప్రత్యేక అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్. వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులపై ప్రభుత్వం ఇంత నిర్లక్షమా ?

జిల్లా యంత్రాంగం మొద్దు నిద్ర వీడాలి !

విశాలాంధ్ర- కొయ్యూరు :కొయ్యూరు మండలం రాజేంద్ర పాలెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల 22 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సోమవారం రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలను హుటాహుటిన సందర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ను నిర్వీర్యం చేసి అంధకారంలో నెడుతూ పరిపాలన చెయ్యడం దుర్మార్గమైన చర్య, అని గత నెలలో కురుపాం నియోజకవర్గం లోగల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారు 120 మంది విద్యారులు అస్వస్థతకు గురై 5 గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయి కళ్లు తెరవకముందే ఇటీవల గూడెం కొత్త వీధి మండలం జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల సుమారు 50 మంది విద్యర్థులు ఆసుపత్రి పాలై వారి ఆరోగ్యం మెరుగుకుండానే నిన్న రాత్రి కొయ్యూరు మండలం రాజేంద్ర పాలెం ఆశ్రమ పాఠశాలలో సుమారు 22 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం చాలా దారుణమని అన్నారు.ఇలాంటి వరుస సంఘటనలు జరగడం వల్ల విద్యార్థుల తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలంటేనే తీవ్ర భయాందోళనతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పనుండి రాష్ట్ర ప్రజలకు గుడికి వెళ్లినా. బడికి వెళ్లినా తమ మాన ప్రాణాలకు భద్రత కల్పించలేని దుస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం పరిపాలన చేస్తుందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు స్థానిక ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి నుకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, మాజీ పార్టీ మండల అధ్యక్షులు జల్లి బాబులు, మాజీ సర్పంచ్ , మాజీ పీఏసీఎస్ చైర్మన్ సమర్ల సూరిబాబు, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ముసలి నాయుడు, సర్పంచ్ లు రాజు, చందర్ రావు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అచ్యుత్, పార్టీ నాయకులు రామ్మూర్తి, కోడా రాజబాబు, కాకర బాలరాజు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

దేశంలో గేట్ వే ఇండియాగా విశాఖపట్నం

ఎమ్మెల్యే బోనెల

విశాలాంధ్ర-పార్వతీపురం:దేశంలో విశాఖపట్నం త్వరలో గేట్ వే ఇండియాగా మారనుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించిన సిఐఐ ఏపీ 30 వ భాగస్వామ్య సదస్సులో పాల్గొని వచ్చిన ఎమ్మెల్యే విజయచంద్ర సోమవారం పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ సారధ్యంలో జరిగిన సిఐఐ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు వివిధ రంగాల ప్రతినిధులు తరలివచ్చి కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో సుమారు 13లక్షల కోట్ల పెట్టుబడులు ముందుకు వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలలోనే 613 ఒప్పందాలతో సుమారు 17 లక్షల మందికి ఉద్యోగావకాశాలుకల్పించేందుకుఒప్పందంకుదుర్చుకున్నారన్నారు. అయితే సీఎం ఈ లక్ష్యాన్ని 20 లక్షల కోట్లకు పెంచి రానున్న ఐదేళ్లలో 50 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారన్నారు. విశాఖపట్నం తో పాటు రాయలసీమను కూడా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా మంత్రి లోకేష్ ఎంతోకాలంగా ప్రయత్నాలు సాగించారని, ఆయన కృషి ఫలితంగానే విశాఖపట్నం అభివృద్ధి చెందనుందన్నారు. రానున్న మూడున్నరేళ్లలో సీఐఐ ఒప్పందాలను అమల్లోకి తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు.ఈసమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

గిరిజన యువకుడి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

కుటుంబాన్ని ఆదుకోవాలి

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం మరికి పంచాయతీ కొత్తఊరు గ్రామానికి చెందిన గిరిజన యువకుడు మండంగి భాస్కర్రావు మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని భాస్కర్రావు కుటుంబాన్ని ఆదుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. సంగం డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మృతి చెందిన గిరిజన యువకుడు మండంగి భాస్కర్రావు భార్య, కుమార్తెతో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యానికి బానిసైన మండంగి భాస్కర్రావు ను మద్యానికి దూరం చేస్తామని, ఆరోగ్యం గా పంపుతామని నమ్మబలికి ఒక స్వచ్ఛంద సంస్థ పార్వతీపురం వైకెఎం కాలనీలో ఒక గృహం ఏర్పాటు చేసిందని ఆ కేంద్రంలో మూడు రోజుల క్రితం చేరిన భాస్కర్రావు శనివారం ఉదయం మృతి చెందాడని వివరించారు. గిరిజన యువకుడి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

మృతుడి భార్య జయంతి మాట్లాడుతూ: నాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని, ఏం జరిగిందో అర్థం కావడం లేదని, మాకు దిక్కు ఎవరని? కలెక్టర్ ముందు కన్నీరు పెట్టుకున్నారు. అలాగే మృతుడు పేద గిరిజన యువకుడు వివాహం మయింది. ఒక వికలాంగ ఆడబిడ్డ కూడా ఉందని కావున ఆ పేద గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు,యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగళ దాలినాయుడు, తీళ్ల గౌరీశంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులకు ప్రభుత్వం కల్పించిన వరం " ఓ జీ కారవాన్ "

విశాలాంధ్ర - చింతపల్లి : ఓ జీ కారవాన్ వాహనం పర్యాటకులకు ప్రభుత్వం కల్పించిన వరమని ఓ జీ కారవాన్ మేనేజింగ్ పార్ట్నర్ వినాయక్, సురేష్ బనాల లు అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పర్యాటక ప్రాంతాలలో ఆదివారం వారు పర్యటించారు. ఈ సందర్భంగా ఆంధ్రా కశ్మీర్ లంబసింగి ప్రాంతంలోని హరిత హిల్ రిసార్ట్స్ ను సందర్శించిన వారు ఈ ప్రాంత ప్రకృతి అందాలు, శీతల వాతావరణం కు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక హరిత హిల్ రిసార్ట్స్ మేనేజర్ సూరెడ్డి అప్పలనాయుడును పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి ప్రకృతి సహజ సిద్ధమైన వాతావరణాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని, తద్వారా ఆనందాన్ని, ఉల్లాస వంతమైన ఆరోగ్యాన్ని పొందాలని వారు ఆకాంక్షించారు.